జిల్లాలో 9560 మంది వాలంటీర్లకు సేవా పురస్కారాలు

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ప్రభుత్వ పథకాలు అందించడంలో వాలంటీర్ వ్యవస్థ కీలకపాత్ర వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున వెల్లడించారు. శుక్రవారం ఉదయం విజయవాడ ఎ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో వార్డు, గ్రామ వాలంటీర్ల సేవలకు వజ్ర, రత్న, మిత్ర సేవా అవార్డులు అందజేతకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి పాల్గొనగా, జిల్లాలో స్థానిక వియమ్ఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ఉత్తమ సేవలందించిన గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్ల సత్కార సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడంలో వాలంటీర్లే కీలకపాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. గ్రామ, వార్డు వాలంటీర్లు చేస్తున్న సేవలకు ప్రభుత్వం వజ్ర, రత్న, మిత్ర సేవా అవార్డులు అందిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో గల 607 గ్రామ, వార్డు సచివాలయాల్లో గాను 9422 మందికి సేవా మిత్ర, 107 మందికి సేవ రత్న, 31 మందికి సేవా వజ్ర, మొత్తం 9,560 మందికి ఉగాది పురస్కారాలు అందించి సత్కరించేందుకు జిల్లా కమిటీ ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాలో 4 మండలాల్లో 4 మందికి సేవా వజ్ర, 20 మందికి సేవా రత్న, 872 మందికి సేవా మిత్ర, అలాగే జిల్లాలో ఉన్న 7జోన్లలో 27 మందికి సేవా వజ్ర, 87 మందికి సేవా రత్న, 8550 మందికి సేవా మిత్ర పురస్కారాలకు ఎంపికైనట్లు వివరించారు. సేవా మిత్ర (రూ.10,000 నగదు, ధృవపత్రం, మెడల్, శాలువా), సేవారత్న (రూ.20,000 నగదు, ధృవపత్రం, మెడల్, శాలువా), సేవా వజ్ర (రూ.30,000 నగదు, ధృవపత్రం, మెడల్, శాలువా) ఇచ్చి సత్కరించడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు అందించే సేవలు చిత్తశుద్ధితో అందించాలని స్పష్టం చేశారు. మండల, జోనల్ స్థాయిలో నేటి నుండి 10 రోజుల పాటు ప్రతి సచివాలయము పరిధిలో స్థానిక శాసనసభ్యుల మరియు ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ఈ కార్యక్రమము నిర్వహించడం జరుగు తుందన్నారు. జీవియంసి కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇన్ చార్జ్ పూర్ణిమ దేవి, డిప్యూటి మేయర్ జియ్యాని శ్రీధర్, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, డిసియంఎస్ చైర్ పర్సన్ పల్లా చిన్నతల్లి, కార్పొరేటర్లు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

51 వార్డు లో అనధికార నిర్మాణం కూల్చివేత

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ప్లాన్ లేకుండా అనధి కారకంగా నిర్మిస్తున్న నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ జోన్ 5 అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టారు. 51వ వార్డులో అనధికారికంగా నిర్మిస్తున్న అంతస్తు నిర్మాణాన్ని శుక్రవారం జోన్ 5 అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఐవీ రమణమూర్తి ఆధ్వర్యంలో ప్లానింగ్ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. జోన్ లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఊరుకోమని ఈ సందర్భంగా రమణమూర్తి హెచ్చరించారు. భవన నిర్మాణదారులు ప్లాన్ అనుమతి తీసుకుని ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు సాగించాలని ఈ సందర్భంగా భవన నిర్మాణదారులకు విజ్ఞప్తి చేశారు..

భక్తులకు జల ప్రసాదం

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి భక్తుల సౌకర్యార్థం జల ప్రసాదం ఏర్పాట్లను ఇంచార్జ్ ఈఓ త్రినాధ రావు పరిశీలించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు స్వామివారి ప్రకృతి జలధార గంగధార వద్ద స్నాన మాచరిస్తున్నారు. తిరిగి సాయంత్రం నుండి ఉదయం వరకు వృదా అవుతున్న నీటిని కొండపైన ఉన్న వాటర్ ట్యాంక్ కు పంపింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. గంగాధర నీటిని ట్యాంక్ నుండి పైపుల ద్వారా క్యూ లైన్లలో మంచి నీటి కుళాయిలకు పంపించడం చేస్తున్నామన్నారు. ఆ పైపుల ద్వారా గంగధార నుండి ప్రకృతి జలధారలుగా ప్రవహిస్తున్న ఆయుర్వేద జల ప్రసాదం ను భక్తులకు అందించే ఉద్దేశంతో ఈ ఏర్పాట్లను చేస్తున్నాం అని ఈఓ అన్నారు. ఆయన వెంట ఈ. ఈ రాంబాబు, ఏ. ఈ హరిరామ రాజు బృందం ఉన్నారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.1.15 కోట్లు

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధదైవం శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారి హుండి రెండవ రోజు లెక్కించగా ఆదాయం రూ.1,15,55,513/- లు. భక్తులు స్వామివారికి ముడుపులు, మొక్కుబడులుగా హుండిలో బంగారం 0.094.510 మీల్లి గ్రాములు, వెండి 9 కేజీల 135 గ్రాములు , యుఎస్ ఏ 32 దాలర్లు, మలేషియా 50 రింగెట్స్, ఆస్ట్రే లియా 5 దాలర్లు, కెనడా 5 దాలర్లు, ఇంగ్లాండ్ 5 పౌడ్లు , సింగపూర్ 62 దాలర్లు, కువైట్ 1 దినార సమర్పించినట్లు కార్య నిర్వాహణాధికారి(ఇంచార్జ్) వి.త్రినాధరావు తెలిపారు. హుండి లెక్కింపులో దేవస్థానం సిబ్బంది తోపాటు శ్రీహరి, శ్రీవారి సేవా సంస్థలు పాల్గొన్నాయని కార్యనిర్వాహణాధికారి తెలిపారు

చిన్నారులకు నాట్యంలో శిక్షణ

విశాలాంధ్ర - మార్కాపురం : స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాల యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శుక్రవారం చిన్నారులకు నాట్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. వివిధ సినీ గీతాలకు, జానపద గేయాలకు జాతీయ సేవా పథకం వాలంటీర్లు అలేఖ్య మరియు లావణ్య నాట్యంలో శిక్షణ ఇచ్చారు. చిన్నారులంతా ఉత్సాహంగా ఈ నాట్య సాధనలో పాల్గొన్నారు. 12 ఏళ్ల లోపు చిన్నారులకు అనేక రకాల ఇండోర్ గేమ్స్ ను నిర్వహించారు. విజేతలకు ప్రముఖ కవి కె.సత్తిరాజు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో చిన్నారులతో పాటు కార్మిక నాయకులు బి. సత్యా నందం, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, అనసూయ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు వివిధ రకాల పుస్తకాలను అధ్యయనం చేశారు.

ఘనంగా సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర - పరవాడ : స్వాతంత్ర్య సమరయోధుడు, సీపీఎం మొదటి జాతీయ ప్రధాన కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలు పరవాడలో శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయం కూడలిలో సీపీఎం, ఐద్వా, సీఐటియు నాయకులు ఎస్ రమణ, పి.మాణిక్యం, గనిశెట్టి సత్యనారాయణ సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ ఆదర్శ కమ్యూనిస్టుగా, అజాతశత్రువుగా పిలవబడే సుందరయ్య నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయుడన్నారు. పార్లమెంట్‌లో మొదటి ప్రతిపక్షనేతగా కూడా మన్ననలను పొందారన్నారు. ప్రజా సేవ కోసం పిల్లలే వద్దనుకున్న త్యాగజీవి సుందరయ్య అన్నారు. దేశంలో విలువలతో కూడిన రాజకీయాలకు తిలోదకాలిస్తున్న నేటి భూర్జువ పార్టీలు సుందరయ్య నిరాడంబరతను, త్యాగనీతిని అలవర్చుకోవాలన్నారు.

వాలంటీర్లు సంక్షేమ సారథులు : ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే సంక్షేమ సారథులు వాలంటీర్లని పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బీవీ సత్యవతి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వాలంటీర్లకు వందనం జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆమె జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తో కలిసి వాలంటీర్లకు అవార్డులు ప్రధానం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి వారికి పథకాన్ని అందించే బాధ్యతను వారు తీసుకుంటున్నారు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేదలకు ఇల్లు, పింఛన్లు, అమ్మ ఒడి, రైతు భరోసా మొదలైన పథకాలన్నీ సకాలంలో అందుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ అర్హులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అంద చెయ్యడంలో ప్రభుత్వ యంత్రాంగానికి వాలంటీర్ వ్యవస్థ మద్దతుగా నిలుస్తున్నారన్నారు. జిల్లాలో 34 మందికి సేవా వజ్ర, 135 మందికి సేవారత్న, 7800 మందికి సేవా మిత్ర అవార్డులు ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విజయవాడలో పాల్గొన్న సభను ప్రత్యక్ష ప్రసారాన్ని అందరూ చూశారు. ఈ కార్యక్రమంలో పాయకరావు పేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు, వైస్ జడ్పిపి బి.వరాహ సత్యవతి, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, జిఎస్ఎంఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు జిల్లాలోని వాలంటీర్లు పాల్గొన్నారు.

యలమంచిలి రైల్వే స్టేషన్లో గంటసేపు నిలిచిన తిరుమల ఎక్స్ప్రెస్

విశాలాంధ్ర - యలమంచిలి : పట్టణ రైల్వే స్టేషన్లో శుక్రవారం నాడు తిరుమల ఎక్స్ప్రెస్ సుమారు గంట సేపు నిలిచిపోయింది. వివరాల్లోకి వెళ్తే విశాఖపట్నం నుంచి కడప వెళ్తున్న తిరుమల ఎక్స్ప్రెస్ శుక్రవారం నాడు విశాఖపట్నంలో 2:20కి బయల్దేరింది 3:25కి యలమంచిలి చేరుకుంది.విశాఖలో బయలుదేరినప్పటి నుంచి ట్రైన్ లో గల ఏసీ బోగీల్లో ఏసీ పని చేయడం లేదంటూ యలమంచిలిలో ట్రైన్ ఆగిన వెంటనే ఏసీలో ప్రయాణికులు తమ బోగీల నుంచి దిగి స్టేషన్ మాస్టర్ క్యాబిన్‌ను చుట్టుముట్టి బోగీల్లో ఏసీ రావకపోవడంతో చల్లదనం లేదని ఏసీ బోగీలు కనుక కనీసం గాలి కూడా రాదు కాబట్టి చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని ఏసీ మరమ్మత్తు చేయించే వరకు ట్రైన్‌ను బయల్దేర నివ్వమని ఆందోళన చేపట్టారు. ప్రయాణికులు ఇబ్బందులు గుర్తించిన స్టేషన్ సూపరింటెండెంట్ సురేష్ లోకో పైలెట్ తో చర్చలు జరిపి ట్రైన్ లో ఏసీ నిర్వహణకు సంబంధించిన టెక్నీషియన్లతో మరమ్మత్తు చేయింపించి ఎట్టకేలకు 4:15 కి ట్రైన్ ను పంపారు. ఏసీ పని చేయడంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.

జిల్లాలో 3223 మంది వాలంటీర్లకు సేవా పురష్కారాలు

విశాలాంధ్ర బ్యూరో - అల్లూరి జిల్లా : జిల్లాలో 3223 మంది వాలంటీర్లకు సేవా పురష్కారాలు లభించాయి. ప్రభుత్వం వరుసగా మూడో ఏడాది చేపట్టిన వాలంటీర్లకు వందనం లో భాగంగా జిల్లా ప్రధాన కేంద్రం పాడేరు స్థానిక కాఫీ హౌస్ లో శుక్రవారం నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్పర్సన్ సరస్వతి, పలువురు జెడ్ పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గల 352 సచివాలయాల పరిధిలో 5547 మంది వాలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారని, వారందరూ ప్రజలకు వివిధ రూపాలలో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఎన్నో వ్యయ ప్రయాసలను ఎదుర్కొని ప్రజలకు వాలంటీర్లు అందిస్తున్న సేవలు వేల కట్ట లేనివని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఉత్తమ సేవలు అందించిన 3323 మందిని గుర్తించి సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురష్కారాలు అందజేయడం ద్వారా వారికి ప్రభుత్వం ప్రోత్సహించటం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో 3100 మందికి సేవా మిత్ర, 108 మందికి సేవా రత్న, 15 మందికి సేవా వజ్ర పురష్కారాలు అతిదుల చేతుల మీదుగా అందజేసారు. ఈ పురష్కారాల కింద ఎంపికైన ప్రతి ఒక్కరికీ మెడల్, షాల్, ధృవపత్రంతో పాటు బ్యాడ్జ్ అందజేశారు. అదేవిధంగా సేవా వజ్రకు ఎంపికైన వారికి రూ. 30 వేలు, సేవా రత్నకు ఎంపికైన వారికి రూ. 20 వేలు, సేవా మిత్రకు ఎంపికైన వారికి రూ. 10 వేలు నగదు పారితోషికాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువుర్ను అధికారులు పాల్గొన్నారు.

ఆదివాసిపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలి

విశాలాంధ్ర - చింతూరు : అడ్డతీగల మండలం వాల్మీకి నగర్ లో ఆదివాసీలపై గిరిజనేతరులు దాడి చేయడం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు .ఆదివాసి మహిళా వండ బాపనమ్మ వైఫ్ ఆఫ్ కన్నారావు పై గిరిజనేతరులు అయినటువంటి ముప్పన శెట్టి బాబురావు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వెంటనే నమోదు చేయాలని అలాగే అరెస్టు చేయాలని గిరిజనేతరులకు సహకరించిన అడ్డతీగల ఎస్సై పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని చింతూరు డివిజన్ ఆదివాసి జేఏసీ. జల్లి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక ఆదివాసి మహిళ బడ్డీ కొట్టు ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేస్త ఎస్సై అత్యుత్సాహంతో బడ్డీ కొట్టు తొలగించి జెసిబి ద్వారా తప్పించడం జరిగింది. ఎస్ఐపై కూడా ఏజెన్సీ చట్టాల ప్రకారం ఆయన పైన కూడా ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఎల్ టి ఆర్, 1/70 ,పేసా చట్టాలను నీరు గార్చే విధంగా ఇక్కడి ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. ఏజెన్సీలో ఎటువంటి హక్కులు గాని చట్టాలు గాని లేని గిరిజనేతరులు బహుళ అంతస్తులు నిర్మాణాలు వ్యాపారాలు, చేస్తుంటే ఇక్కడ ఉన్న రెవిన్యూ ,పోలీస్ అధికారులకు గిరిజనేతలకు కొమ్ముకాయడమే తప్ప ఆదివాసి చట్టాలను అమలు చేయడం చేతకాలేదని విమర్శించారు. ఇప్పటికైనా ఆదివాసి యువత మేధావి వర్గం ప్రజానీకం అందరూ ఒక్కటై ఏజెన్సీలో ఉన్నటువంటి గిరిజనేతరులను ఏజెన్సీ బహిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆదివాసి జేఏసి వైస్ చైర్మన్లు శీలం తమ్మయ్య, కుంజ శ్రీను,బాలకృష్ణ, వేటగాని మల్లయ్య, రవి ఉద్యోగ సంఘాల నుంచి సొడే, బాలకృష్ణ, సొడి నారాయణతదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్రాలలో అభివృద్ధిని విస్మరించిన భాజపా, వైకాపాలు

సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ

విశాలాంధ్ర - చింతపల్లి : కేంద్ర, రాష్ట్రాలలో బిజెపి వైకాపా ప్రభుత్వాలు అభివృద్ధిని విస్మరించాయని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అధ్యక్షతన చింతపల్లిలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ 9 ఏళ్ల పరిపాలనలో అభివృద్ధి 90 ఏళ్లు వెనుకబడిందన్నారు. ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్ పేరిట కుల, మతాల మధ్య చిచ్చు రగిలించి బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుతుందన్నారు. ఐకమత్యంతో కలిసి ఉండే ప్రజల మధ్య చిచ్చు పెడు తున్న కేంద్రంలోని మతతత్వ బిజెపి ప్రభుత్వానికి పతనం ప్రారంభమైందన్నారు. కర్ణాటక ఎన్నికలలో ఆ విషయం తేటతెల్ల మైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీగా ప్రచారం ప్రారంభించామన్నారు. మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరిట గిరిజన ప్రాంతం జిల్లాగా ఏర్పడినప్పటికీ అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యిందన్నారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు పూర్తిచేసుకుని ఎనిమిదవ దశాబ్దానికి చేరువ అవుతున్నప్పటికీ వందలాది గిరిజన గ్రామాలకు నేటికీ సరైన రహదారి, రవాణా సౌకర్యాలు లేకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరువాడ దేముడు, సుంకరి విష్ణుమూర్తి, దీసరి బీమలమ్మ, జిల్లా సమితి సభ్యులు కూడా రాధాకృష్ణ, ఇంగువ రామారావు, సతీష్ ఏఐటీయూసీ నాయకుడు అమర్, జల్లి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

827వ రోజుకు విశాఖ ఉక్కు దీక్షలు

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద 827వ రోజు జరుగుతున్న రిలే నిరాహారదీక్ష శిబిరంలో విశాఖ ఉక్కు కర్మాగారం నుంచి కోక్ ఓవేన్ విభాగం ప్రతినిధులు మరియు కార్మికులు పాల్గొన్నారు. వీరిని ఉద్దేశించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధి యు రామస్వామి మాట్లాడుతూ ఈ నెల 22, 23, 24 తేదీలలో ప్రతి విభాగం లో పోరాట కమిటీ సమావేశాలు నిర్వహించి తద్వారా విభాగాల పోరాట కమిటీ నాయకులకు బాధ్యతలు అప్పగించడం ద్వారా దీక్షా శిబిరంలో కార్మికుల సంఖ్య పెరుగుతుందని ఆయన వివరించారు. అలాగే రాష్ట్రంలోని రైతు సంఘాలను, ప్రజా సంఘాలను, యువజన సంఘాలను కలుసుకొని ప్రతి జిల్లాలోనూ సమావేశాలు నిర్వహించి తద్వారా వారిని భాగస్వామ్యం చేసి ఇది ప్రజా ఉద్యమంగా మార్చడానికి తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను సమయుక్తం చేసి ప్రజా ఉద్యమాలు నిర్మించి తద్వారా విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. దీక్షా శిబిరంలో కోక్ ఓవెన్ విభాగం ప్రతినిధులు మొహిద్దిన్, దేవుడు నాయుడు, సోమేష్, నర్సింగరావు తదితరులతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరి పై కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణ

విశాలాంధ్ర - అరకులోయ : రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానాన్ని ఇతర కులాలను గిరిజన జాబితాలో చేర్చడానికి విరమించు కావాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ మొండ్డి వైఖరి పై శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక చోంపి,బస్కి ఆటో స్టాండ్ వద సంతకాల సేకరణ నిర్వహించారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏపీపీసీ డెలిగేట్ మెంబర్ పి.చిన్నస్వామి పాల్గొని మాట్లాడారు. బోయ బెంతు లను గిరిజన ఎస్టీ జాబితాలో చేరుస్తే నిజమైన గిరిజన జాతి మనుగడ కనుమరుగై అవకాశం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పట్ల చిత్త శుద్ధి ఉంటే బోయా బేంతులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు చేస్తున్న ప్రయత్నం విరమించి నిజమైన ఆదివాసి గిరిజనుల బ్రతుకిలను వెలుగు నింపే ప్రయత్నం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్ స్కూల్ చదువుకొనే స్తోమత లేని గిరిజన విద్యార్థుల బంగారు భవిషత్ ఐన బెస్ట్ అవైలబుల్ స్కూలు రద్దు చేసి విద్యార్థుల భవిషత్ అంధకారం అవటానికి కారణం వైసిపి ప్రభుత్వమే నన్ని ఆయన అన్నారు. అలాగే ఆశ్రమ పాఠశాల,వసతి గృహంలో హెల్త్ వాలంటీర్లను రద్దుచేసి గిరిజన విద్యార్థి,విద్యార్థుల మరణానికి శాపనికి గురిచేసెల చేసిన ప్రభుత్వం అని ఆయన వ్యాఖ్యానించారు. గిరిజనులకు గుండె కాయలంది జి. ఓ నెంబర్ మూడు ను రద్దు అయి నేటికీ నాలుగు సంవత్సరాలు అయినా దీని మీద వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం చాలా దుర్మార్గము అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొర్రపోతురాజు, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్, ఉపాధ్యక్షుడు పాంగి గంగాధర్, డుంబ్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తడబారికి భీమారావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపారంగి వెంకట్ బాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

టీ షాపు శివమ్మ పిల్లల చదువుకు చంద్రబాబు హామీ.

విశాలాంధ్ర - పెందుర్తి : టీ దుకాణం నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న కలికి శివమ్మ అనే మహిళ పిల్లల చదువుకు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం కోసం పెందుర్తి వచ్చిన చంద్రబాబు విజయనగరం జిల్లా కొత్తవలస వెళ్తూ సరిపల్లి కూడలి వద్ద కాసేపు ఆగారు. రోడ్డు పక్కన గల శివమ్మ దుకాణంలో టీ తాగిన చంద్రబాబు ఆమె కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివమ్మ తన కుటుంబం కష్టాలను చంద్రబాబుకు వివరించారు. టీ దుకాణంతో పూటగడవడమే కష్టంగా ఉందని, పిల్లల్ని చదివించలేక పోతున్నానని, సొంతిల్లు కూడా లేదని మొరపెట్టుకున్నారు. ఆమె కష్టాలపై స్పందించిన చంద్రబాబు పిల్లలు చదువుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే సొంత ఇల్లు నిర్మించి ఇస్తానని తెలిపారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

PUBLIC NOTICE

e-file No.328819, dt. 10.05.2023

The Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam has prepared road development plan existing 60'-0" wide Road to 80-0" wide main road from R & B Junction to Madhavadhara Junction covering in Ward No.51, Zone-V, GVMC (24 Mts) as per MP 2041 covered in (Sy.No. 2, 3, 7, 8, 10, 13, 14, 23, 24, 28, 29, 30, 32, 31, 36, 37, 40) of Madhavadhara village, (Sy.No. 106) of Marripalem Village, Zone-V as per G.O.Ms.No.180 MA & UD, Dt:01.10.2020.

Hence the general public are hereby informed to submit their objections/suggestions if any. In this regard, within 15 days from the date of publication of this notification GVMC pertaining to the above approval of existing 60-0" wide Road to 80-0" wide main road from R & B Junction to Madhavadhara Junction. Failing which it will be considered that there are no objections/suggestions etc., and the above approval of Road Development Plan(RDP) will be processed as per rules.

Sd/- Commissioner, GVMC, Visakhapatnam

పీడిత ప్రజల ప్రియతమ నేత సుందరయ్య

విశాలాంధ్ర - కొమ్మాది : స్వార్థ రాజకీయాలు,దోపిడీ వ్యవస్థ నుండి మానవాళిని విముక్తి చేయడం ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఉండాలని, దానిని చేరుకోవడానికి పుచ్చలపల్లి సుందరయ్య మార్గంలో పయనించాలని సిఐటీయు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వి కుమార్ కోరారు. శుక్రవారం సుందరయ్య 38 వ వర్ధంతిని, జీవీఎంసీ 6వ వార్డు పిఎం పాలెం ఎస్ బిఐ సమీప కూడలి వద్ద నిర్వహించారు.ముందుగా సుందరయ్య చిత్రపటానికి జీవిఎంసి యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎంవి ప్రసాద్ పువల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కార్యకర్తలందరు పువలతో నివాళులు అర్పించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వి.కుమార్ ప్రధాన వక్తగా మాట్లాడుతూ కార్మికులు పైన,రైతులు పైన,సామాన్య ప్రజల పై నిర్బంధం ప్రయోగిస్తూ దోపిడీ దార్లు నిరాటంకంగా దోచుకోవడానికి, నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, నిర్బంధం ప్రయోగిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఎం జోన్ కమిటీ కార్యదర్శి డి అప్పలరాజు, యూనియన్ నాయకులు ఎస్ రామప్ప డు, సి హెచ్ శేషు బాబు,కే నాగరాజు,జీ కిరణ్,కే రాజు,బి రాంబాబు,కే అర్జునమ్మ,ఉమ,జీ ఏ రెడ్డి,అది లక్ష్మి,శుభ, సూరిబాబు,తదితరులు పాల్గొన్నారు..

కె. కోటపాడు : స్థానిక సిఐటియు కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగాఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారిగండి నా యనబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రామిక కార్మికులు కొ రకు తన జీవితా న్ని పూర్తిగా అంకితం చేసిన వ్యక్తి సుందరయ్య అని , దక్షిణ భారతదేశంలో సిపిఎం పార్టీని స్థాపించి కార్మిక కర్షక ఐక్యత కోసం నిరంతరం పనిచేసారన్నారు. పార్లమెంట్ లో నిరాడంబరంగా ప్రతిపక్ష నాయకుడిగ ప్రజల సమస్యల మీద పార్లమెంట్‌లో చర్చించి పేద ప్రజలు కు అనుకూలంగా చట్టాలు చేయించిన వ్యక్తి భారత ప్రజలందరూ కమ్యూనిస్టు గాంధీ పిలిచేవారని అన్నారు . తన భూమిని పార్టీకి అంకితం చేసన సుందరయ్య ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రోంగళి ముత్యాల నాయుడు , ఎర్ర దేవుడు, వర్రీ వెంకటరావు, గోగడ ఈశ్వరమ్మ,శట్టి రమణ, వెచలపు ఈశ్వరరావు నాగరాజు సూరిదేవుడు తదితరులు పాల్గొన్నారు.

వి.మాడుగుల : మండలంలో ఆవురు వాడ పంచాయతీలో చినగోర్రిగెడ్డ గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. సుందర య్యకు ఉపాధి కూలీలు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కె భవాని గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ నరసింహమూర్తి మాట్లాడుతూ మన దేశ కమ్యూనిస్టు ఉద్యమ ప్రసిద్ధ నేతల్లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఒకరు అన్నారు .ఉద్యమానికి ఆయన అందించిన అనేక సేవలో ప్రధానమైనవి దీర్ఘకాలం నిలిచి ఉండేవి అందులో ఒకటి పార్టీ నిర్మాణంలో ఆయన నిర్వహించిన పాత్ర ప్రజా పోరాటాలు పెంపొందించడం కార్మిక కర్షక ఐక్యత పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం, బూర్జహావా భూస్వామ్యం ,శ్రామిక వర్గంపై సాగించే నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాటం అన్నారు .1964 నుంచి 1976 వరకు ఆయన సిపిఐఎం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన 12 ఏళ్ల కాలంలో ఈ లక్ష్యసాధనకే ఆయన కృషి చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు మెట్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తరలివెళ్లిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - పాయకరావుపేట : అనకాపల్లిలో టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడు పాల్గొనే బహిరంగ సభకు పాయకరావుపేట మండలం నుండి పలువురు టిడిపి నాయకులు తరలివెళ్లారు. 75 వాహ నాల్లో నాయ కులు భారీ ఊరేగింపుగా తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, చింత కాయల రాంబాబు, మల్లపురెడ్డి రమాకుమారి, బొంది కాశీవిశ్వనాద్, పెదిరెడ్డి నాగవెంకట రమణ, పల్లా విలియంకేరి, జూరెడ్డి ప్రసాద్, వేములపూడి అప్పారావు, గుల్లా నాగరాజు, ఆది, ముంజులూరి దుర్గాప్రసాద్, బోడపాటి శ్రీను పాల్గొన్నారు.

శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం, విశాఖపట్నం జిల్లా.

ఆర్.సి. నెం. సి3/01/2022, తేది. 18.05.2023.

ఫోన్ నెం. 9885054588, 9160969755

తాత్కాలిక బహిరంగ వేలం ప్రకటన

శ్రీ స్వామి వారి దేవస్థానం నందు తేది. 25.05.2023 ఉదయం గం॥ 11.00 లకు కొండ దిగువ దేవస్థానం కార్యాలయం నందు అనగా (తేది. 01.06.2023 నుండి తేది. 30.06.2023 వరకు) ఒక నెల రోజులకు ఈక్రింది తెలిపిన వివిధ లైసెన్సు హక్కునకు తాత్కాలిక బహిరంగ వేలం నిర్వహించబడును. 1) కొండ దిగువ బైరవ వాక వద్ద పూజా సామగ్రి విక్రయించుకొనుటకు 2) కొండపైన సన్నిధి ఫలాలు 3) సెల్ ఫోన్స్ మరియు కెమేరాలను భద్రపరచుకొనుటకు 4) భైరవ స్వామి వారి దేవాలయం నందు ఐస్ క్రీమ్ అమ్ముకొనుటకు 5) గోపాలపట్నం పెట్రోల్ బంకు వద్ద బుధవారం సంత మినహా మిగిలిన రోజులలో ఆశీలను వసూలు చేసుకొనుటకు 6) గురువారం సంతయందు ఆశీలను వసూలు చేసుకొనుటకు 7) గోపాలపట్నం పెట్రోల్ బంకు వద్ద బంకు వద్ద బుధవారం సంత యందు ఆశీలను వసూలు చేసుకొనుటకు 8) పైడితల్లమ్మ బంగారమ్మ అమ్మవార్ల ఆలయం వద్ద కొబ్బరి ముక్కలు, చీరలు, రవికలు ప్రోగు చేసుకొనుటకు 9) శ్రీ స్వామివారి కొండ దిగువ మరియు కొండ పైన ఐస్ క్రీమ్ అమ్ముకొనుటకు 10) శ్రీ స్వామి వారి వరాహ పుష్కరిణి వద్ద కొబ్బరి కాయలు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు 11) శ్రీ స్వామివారి కొండ దిగువ మరియు కొండ పైన స్టోర్స్ నందు గల ఖాళీ నూనె, నెయ్యి, జీడిపప్పు డబ్బాలు ఉన్నవి ఉన్నట్లుగా తీసుకొని పోవు హక్కునకు

సం/- వి. త్రినాధరావు
కార్యనిర్వహణాధికారి

SBFC | SMALL BUSINESS FINCREDIT

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్‌నం: 103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, చాకాల గ్రామం, అంధేరి(ఇ),ముంబై-400059, టెలిఫోన్ : +91 22 67875300, ఫ్యాక్స్: +91 22 67875334 , WWW.SBFC.COM), కార్పొరేట్‌గుర్తింపుసంఖ్య : యు67190ఎంహెచ్2008పిటిసి178270

బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా **తేదీ: 27 మే, 2023 - ఉదయం 10.30 గంటలకు కింది బ్రాంచ్ చిరునామాలో** వేలం వేయబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది.

వేలం వేయబడు బంగారు ఆభరణాలు, బకాయిలు చెల్లించుటలో విఫలమైన మా యొక్క వేర్వేరు ఖాతాదారుల లోన్ ఎక్కౌంట్లకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా నుంచి వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలానికి పెట్టిన బంగారు ఆభరణాలు...ఈ కింద పేర్కొన్న బ్రాంచి వివరాలతో పాటు వేర్వేరు ఖాతాదారుల కస్టమర్ ఐడీతో అనుసంధానమై ఉన్న అన్ని ఎక్కౌంట్లకు చెందినవి.

వైజాగ్ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.43-9-205, గ్రౌండ్‌ఫ్లోర్, సుబ్బలక్ష్మినగర్, మోర్ సూపర్‌మార్కెట్ ఎదుట, భగీరథహోటల్ పక్కన, దొండపర్తి.
వైజాగ్: Vizag,AP00081651,AP00383363,AP00415115,AP00423145,AP00431942,AP00433164,AP00491195,AP00499153

మరిన్ని వివరాల కొరకు, దయచేసి ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సంప్రదించు నంబరు(లు) : 18001028012 నందు సంప్రదించగలరు. (వేలం వేయబడు ఖాతాల సంఖ్యలు మార్చుటకు & ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే వేలాన్ని వాయిదా/రద్దు చేయుటకు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కలిగియున్నది.

గ్రామ వాలంటీర్ల సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర - చింతపల్లి : - రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు అందజేస్తున్న గ్రామ వాలంటీర్ల సేవలు ప్రశంసనీయమని ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ లు అన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన వాలంటీర్ వ్యవస్థ ద్వారా కుల, మతాలు, రాజకీయ పార్టీలకతీతంగా పథకాలను లబ్దిదారులకు చేరువ చేస్తున్న వాలంటీర్లను సేవ వజ్ర, సేవ రత్న, సేవా మిత్ర పురస్కారాలతో గౌరవించు కోవడం అభినందనీయ మన్నారు. ఈ క్రమంలో పురస్కారాలకు ఎంపికైన చింతపల్లి గ్రామ వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు వేములపూడి పరమేశ్వర రావు తో పాటు కిముడు విజయ్ లకు సేవ వజ్ర పురస్కారంగా రూ.30 వేలు రూపాయల నగదు, ప్రశంసా పత్రం, అదేవిధంగా సేవ రత్న అవార్డులకు ఎంపికైన కొర్ర బాబురావు, ఉగ్రంగి బిందు కుమారి, వంతల కార్తీక్, గెమ్మెల చిన్నయ్య, కిలో రామకృష్ణ లకు రూ.20 వేల నగదు, ప్రశంసా పత్రాలను రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ శతక బుల్లిబాబు, అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి ప్రధానం చేశారు. అనంతరం గ్రామ వాలంటీర్ల మండల అధ్యక్షుడు పరమేశ్వరరావును దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందజేయడంలో గ్రామ వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు అన్నారు. వివిధ కారణాలతో పథకాలు అందని ప్రజలను గుర్తించి వారికి కూడా పథకాలు అందే విధంగా వాలంటీర్లు కృషి చేయాలన్నారు. సచివాలయ, గ్రామ వాలంటీర్ వ్యవస్థల ద్వారా రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందించడంలో వైకాపా ప్రభుత్వం ఆలోచన చేయడం అభినందనీయ మన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు పనిచేస్తున్నాయన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు, వృద్ధులు, వికలాంగులు, దివ్యాంగులకు సేవ చేసే భాగ్యం కలగడం వాలంటీర్ల అదృష్టం అన్నారు. చదువుకొని గ్రామాలలో ఖాళీగా ఉండే బదులు వాలంటీర్‌గా ఎంపికై ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందజేసే సేవా గుణం కూడా వాలంటీర్లకు కలగడం సంతోషించ దగ్గ విషయం అన్నారు. గ్రామ వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు పరమేశ్వర రావు మాట్లాడుతూ సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలకు వాలంటీర్లను ఎంపిక చేయడం, ప్రధానం చేయడం తమకెంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని, లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు మరింత ఉత్సాహంతో పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బుల్లి బాబు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ లకు సేవా వజ్ర సేవా వజ్ర గ్రహీతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

దివ్యాంగుల ప్రత్యేక వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

ఎంపీపీ అనూష దేవి

విశాలాంధ్ర - చింతపల్లి : చింతపల్లి కేంద్రంగా ఈనెల 23న నిర్వహించనున్న దివ్యాంగుల ప్రత్యేక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. శుక్ర వారం తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మహా విశాఖ నగర పాలక సంస్థ సహకారంతో డీ ఎబిలిటీ పీపుల్ సంస్థ ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించ తలపెట్టిన ఈ వైద్య శిబిరానికి కార్పొరేట్ ఆస్పత్రులకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అసరమైన మందులను, పరికరాలను ఉచితంగా అందజేస్తారని చెప్పారు. గ్రామ స్థాయిలో దివ్యాంగులను గుర్తించి వైద్య శిబిరానికి తీసుకొచ్చే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఆమె సూచించారు.

వడ దెబ్బకు వ్యక్తి మృతి

విశాలాంధ్ర - వి.మాడుగుల : మండలం ఎం. కోడూరు గ్రామానికి చెందిన చోడే అప్పారావు(50) బుధవారం వడదెబ్బకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన చోడే అప్పారావు తాపీ పని చేస్తూ కుటుంబాని పోసిస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు .ఎప్పటిలాగే కూలీపనికి వెళ్లి ఇంటికి వచ్చారు. మధ్యాహ్నం భోజనాలుకు వచ్చే సమయంలో ఎండ తీవ్రతకు కుకుప్పకూలిపోయి మృతి చెందారు. వీరికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు అయితే రోజుకి ఏదోక్క పనికి వెళ్లొచ్చి కుటుంబం చూసికొనే అప్పారావు మరణించడంతో ఆ కుటుంబానికి పెద్ద దిక్కు కోలుపోవడంతో కుటుంబం దిక్కులేనిదైంది . కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే వ్యక్తి ఎండ తీవ్రతకు ఒక్కసారే సోమశిల్లి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వ్యక్తం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు.

చల్లబడ్డ చింతపల్లి... సేదతీరిన ప్రజానీకం

విశాలాంధ్ర - చింతపల్లి : ఈదురు గాలులతో కూడిన కుంభవృష్టి వర్షంతో చింతపల్లి గ్రామం ఒక్కసారిగా చల్లబడింది. గడిచిన వారం రోజులుగా మన్య ప్రాంతంలో కాస్తున్న ఎండ తీవ్రతతో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. దీంతో మన్యవాసులు ఉక్కపోతలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ నేపథ్యంలో గురు, శుక్రవారాలలో భానుడి ప్రతాపంతో ఉదయం నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ మధ్యాహ్నానికి వరుణుడు ప్రభావంతో విస్తారంగా ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం కురిసిన అకాల వర్షంతో చింతపల్లి ఒక్కసారిగా చల్లబడింది. దీంతో మన్యవాసులు సేద తీరారు. ఈ క్రమంలో ఈదురు గాలులకు అక్కడక్కడ చెట్ల కొమ్మలు విరిగి పడడమే గాక కొన్ని వృక్షాలు వాలిపోయాయి. ఇందులో భాగంగానే చింతపల్లి పట్టు పరిశ్రమ కార్యాలయ సమీప రహదారిలో భారీ వృక్షం నేలకు వాలడంతో ప్రమాద భరితంగా ఉన్న ఆ వృక్షం వలన ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు తలెత్తాయి.

ఉపాధి పనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర- కోటవురట్ల : జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి పనిని వినియోగించుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కే. వెంకటాపురం గ్రామంలో కొండ ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు అనంతరం పని ప్రదేశంలో చలివేంద్రాన్ని ప్రారంభించి కూలీలకు మంచినీటిని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కూలీలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కొలతలు ప్రకారం పని చేసినట్లయితే పూర్తిస్థాయి వేతనాలు పొందవచ్చు అన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి పనికి హాజరయ్యేలా ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, మెట్లు కూలీలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర- కోటవురట్ల : పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యత అని ఎఫ్ ఎస్ ఓ భాగ్యలక్ష్మి. అన్నారు శుక్రవారం కైలాసపట్నం గ్రామంలో జరుగుతున్న ఉపాధి కూలీలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం జీవన విధానంలో భాగం కావాలన్నారు. మొక్కలు పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మణ్, విశ్వనాథం ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పవన్ రాజకీయ వ్యూహానికి జగన్ బెంబేలు : బోడపాటి శివదత్

విశాలాంధ్ర - పాయకరావుపేట : జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రాజకీయ వ్యూహానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భయాందోళనలతో బెంబేలెత్తుతున్నాడని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ ఆరోపించారు. స్థానిక జనసేన కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల సమస్యలపై పవన్‌కళ్యాణ్ పోరాటాలు చేసి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. జనం మెచ్చిన నాయకుడులా పవన్‌కళ్యాణ్ ప్రజల్లోకి వెళ్తుంటే వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు పవన్‌కళ్యాణ్‌పై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. పవన్‌కళ్యాణ్‌పై విమర్శలు చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నారని, ఆయా నియోజక వర్గాల్లో అభివృద్ధి చేయడం లేదన్నారు. పక్క నియోజకవర్గంలో ఉన్న మంత్రి దాడిశెట్టి రాజా మంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో ఎన్ని రోడ్లు నిర్మించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అంధకారంలో ఉంచుతున్నారని, రాబోయే ఎన్నికల్లో 151 నుండి 15 సీట్లకు వైసీపీ పడిపోవడం ఖాయమని తెలిపారు. వైసీపీ విముక్తి ఆంధ్రప్రదేశ్‌గా ఎపుడు మారుతుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని తుంగలోకి తొక్కడంతో పేదలు కార్పోరేట్ వైద్యానికి దూరమవుతున్నారని బోడపాటి శివదత్ తెలిపారు. ఈకార్యక్రమంలో జగ్గన్న దొర, శివలంక నాగమల్లి, ఆచంట దొర, రాజా రమేష్, జి.అరుణ, ఎం.మహాలక్ష్మి, కె.అప్పలరాజు, పి.స్వామి, పి.గోవిందు, రాజు బంగారి, వై.నాగరాజు, సీహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలపై ప్రజాగ్రహం తప్పదు

వైసీపీ నగర అదికార ప్రతినిధి యతిరాజుల

విశాలాంధ్ర - పెందుర్తి : తెలుగుదేశం అదినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 17న వేపగుంటలో చేసిన వ్యాఖ్యలపై ప్రజాగ్రహం చవిచూడక తప్పదని వైసీపీ నగర అదికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వరావు విమర్శించారు. జీవీఎంసీ 94వ వార్డు అప్పలనర్సయ్య కాలనీలో నాగేశ్వరావు మాట్లాడుతూ పంచ గ్రామాల భూసమస్యపై టీడీపీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. పదవినుండి దిగిపోయేముందు చీకటి జీఓ తెచ్చి సమస్యను మరింత జటిలం చేసారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఈ సమస్య పరిష్కారం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని వెల్లడించారు. త్వరలోనే సమస్యపరిష్కారమౌతుందని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు శాశ్వత గూడు కల్పించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి 73 లక్షల మందికి ఇంటి పట్టాలు పంపిణీచేస్తే దానిపై కూడా విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన ఇంటిస్థలాలను సమాధులుగావర్ణించిన చంద్రబాబుపై ప్రజలంతా తీవ్ర ఆగ్రహంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిని అసభ్యపదజాలంతో విమర్శించిన మాజీమంత్రి బండారు సత్యన్నారాయణ మూర్తికి రాజకీయలక్షణాలు లేవని విమర్శించారు. ముఖ్యమంత్రికి, ప్రజలకు తెలుగుదేశం నాయకులు తక్షణం క్షమాపణలు చెప్పాలని నాగేశ్వరావు డిమాండ్ చేసారు.

బాబూ జగజ్జీవన్‌రావ్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : నక్కపల్లి మండలం, డొంకాడలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత దేశ మాజీ ఉపప్రధాని, స్వర్గీయ బాబూ జగజ్జీవన్‌రావ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 22న జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు దళితులంతా తరలిరావాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు తుమ్మలపల్లి కుమార్, తుని పట్టణ అధ్యక్షులు కాకాడ జ్యోతి కుమార్ పిలుపునిచ్చారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తుమ్మలపల్లి సతీష్, ముంజులూరి దుర్గాప్రసాద్, ఆరుగుల అప్పలకొండ, సలికే అచ్చియ్య, ఆనందరావు, కాకాడ సత్యవతి, కుందూరు లోవరాజు, ఉప్పాటి నాగేశ్వరరావు, గుమ్మడి కుమారి, కడింపల్లి నూకరాజు, అయినవిల్లి గణపతి తదితరులు పాల్గొన్నారు.

ఒప్పందం ప్రకారం వేతనాలు చెల్లించండి

సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర - చింతపల్లి : ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులకు ఒప్పందం ప్రకారం గుత్తేదారుడు వేతనాలు చెల్లించాలని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు చేపట్టిన సమ్మెకు సంఘీభావంగా హాజరైన ఆయన మాట్లాడుతూ చింతపల్లి ఆసుపత్రి లో ఒప్పంద కార్మికులుగా, సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్న ఒప్పంద ఉద్యోగులకు గుత్తేదారుడు ఒప్పందం చేసుకున్న విధంగా కాకుండా వేతనాలను తగ్గించి ఇస్తున్నారని, అది కూడా నెల నెల కాకుండ ఇస్తా రీతిగా చెల్లిస్తుండడంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. తమ న్యాయమైన కోరికలు తీర్చాలంటూ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు 15 రోజుల క్రితమే ఆసుపత్రి సూపరిండెంట్ కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. తమ న్యాయమైన కోరికలు తీరేవరకు సమ్మెను కొనసాగించేందుకు ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని వారికి సీఐటీయూ సంఘీభావంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పారిశుధ్య కార్మికుల సూపర్వైజర్ మంగ వేణి, పారిశుధ్య కార్మికులు , సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది

విశాలాంధ్ర - పెదగంట్యాడ : వైసీపీ నాలుగేళ్ళ పాలనతో ప్రజల హృదయాలను గెలుచుకుందని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. రాజకీయాల్లో నిబద్ధత, సేవా భావం, పట్టుదల కలిగిన నేతలు అరుదుగా ఉంటారని అటువంటి వారిలో నరసింహ పాత్రుడు ఒకరని జీవీఎంసీ 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు జన్మదిన వేడుకలు దయాల్ నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పంచకర్ల రమేష్ బాబు, తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు.భారీ కేక్ కట్ చేసి, అనంతరం గజమాలతో ఆయన్ను సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాల్లోకి రాకమునుపే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందారని కొనియాడారు.కార్పొరేషన్ ఎన్నికల సమయంలో ఆయన మాటతన%శీ%, మంచితనాన్ని,సేవా గుణాన్ని గమనించామని అప్పుడే గెలుపు తధ్యమనే విషయాన్ని చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రజాభిమానం లేనిదే రాజకీయాల్లో రాణించలేమని స్పష్టం చేశారు.వైసీపీలో ఇటువంటి నిబద్ధత కలిగిన నేతలంతా ఉండటం వలనే పార్టీ రాష్ట్రంలో బలమైన శక్తిగా ఉందని చెప్పారు.మరోసారి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేస్తేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆ దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.వార్డు కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్దింటి మంగునాయుడు సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి,జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్,గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, ఇంటక్ నేత మంత్రి రాజశేఖర్, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, భూపతిరాజు సుజాత,ఉరుకూటి చందు, రాజాన రామారావు, మహ్మద్ ఇమ్రాన్, సన్నీ, పూర్ణానంద శర్మ,రాజాన వెంకటరావు, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై ఆక్రమణలు చేయొద్దు...

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించదు..

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగరంలో ప్రధాన రహదారులపై వ్యాపారులు ఆక్రమణలకు పూనుకొని రోడ్లపై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం జోన్ 5 అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఐ వి రమణమూర్తి ఆధ్వర్యంలో కంచరపాలెం - ఊర్వసి బి ఆర్ టి ఎస్ ప్రధాన రహదారిపై ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించారు. మల్కాపురం ప్రధాన రహదారి, జింక్ గేట్ ఏరియా ప్రాంతంలో ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలను కూడా పెద్ద ఎత్తున తొలగించారు. విశాఖ నగరంలో స్మార్ట్ సిటీ సుందరీకరణ నేపథ్యంలో ఫుట్ పాత్ ల పై ఆక్రమణలు సహించేది లేదని అధికారులు హెచ్చరించారు. వ్యాపార సంస్థలు సెల్లార్లోనే పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని, రోడ్లపై పార్కింగ్ చేస్తే చర్యలు చేపడతామని మరోపక్క ట్రాఫిక్ పోలీసులు కూడా హెచ్చరికలు జారీ చేశారు. ఈ తొలగింపులు కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి తో పాటు ప్లానింగ్ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు పాల్గొని స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.

ఆదర్శ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి

ఎంపీ సత్యవతి

విశాలాంధ్ర బ్యూరోచీ అనకాపల్లి : జిల్లాలో ఉన్న ఆదర్శ గ్రామాలు అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందే విధంగా అధికారులు కృషి చేయాలని పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.వి. సత్యవతి పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సంసద్ ఆదర్శ్ గ్రామ యోజన (%బూాా%) పథకంలో జిల్లాలోని ఆదర్శ గ్రామాలలో ఎంపీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ తో కలసి సమీక్షించారు. ముందుగా పాయకరావుపేట అభివృద్ధికి చేపట్ట వలసిన కార్యక్రమాలను గూర్చి ఎమ్మెల్యే బాబురావు వివరించారు. గొలుగొండ మండలం ఏ ఎల్ పురం (కృష్ణ దేవి పేట), మునగపాక మండలం గణపర్తి, సబ్బవరం మండలం మొగలి పురం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని, కొత్తగా చేపట్టవలసిన అభివృద్ధి పనులను గూర్చి చర్చించారు. మాడుగుల గ్రామంలో ఇప్పటి వరకు పూర్తిచేసిన పనులు గూర్చి చర్చించారు. కోనాం జలాశయంలో నీరు ఎక్కువగా ఉన్నప్పుడు గిరిజనులు వచ్చేందుకు వీలుగా రహదారి నిర్మాణానికి రూ.40 లక్షల ఖర్చు అవుతుందని ఉప ముఖ్యమంత్రి ఓ ఎస్ డి తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో ఏమైనా ఆటంకాలు ఏర్పడినట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అవసరమైతే నేషనల్ హైవేస్ రైల్వే శాఖలకు ఎంపీ మాట్లాడతారని చెప్పారు. ఎంపీ ఎమ్మెల్యే గ్రాంట్లు, వివిధ శాఖల గ్రాంట్లను సమన్వయ పరిచి నిధులు సమకూర్చడం జరుగు తుంద న్నారు. తరువాత మలేషియాలో జరిగిన కరాటే పోటీలలో బహుమతులు గెలుచుకున్న సబ్బవరం మండలానికి చెందిన సాయి సురేంద్రను ఎంపీ కలెక్టర్ తదితరులు అభి నందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, జడ్పీ సీఈవో శ్రీరామ్ మూర్తి, సిపిఓ జి రామారావు, డ్వామా పిడి సందీప్ డిఎంహెచ్వో ఏ హేమంత్, డిపిఓ ఆర్ శిరీష రాణి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్ పిఆర్ ఈఈ వీరు నాయుడు, ఓఎస్ డి పోలి నాయుడు ఆయా మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

ది లాంచ్ ఆఫ్ మదర్ ఇండియా ప్రోగ్రామ్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మదర్స్ డే సందర్భంగా దుబాయ్‌లోని ప్రతిష్టాత్మక అర్మానీ హెూటల్, బుర్జ్ ఖలీఫాలో మదర్ ఇండియా ప్రోగ్రాం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. భారతదేశం, యూ ఏ ఈ, సౌదీ అరేబియా, యునైటెడ్ కింగ్‌డమ్, జపాన్‌ల నుండి ఇతర వ్యాపారవేత్తలు మరియు ప్రతినిధులలో సబిహా షేక్, లలిత్ రాజ్ పండిట్, సలేహ్ షైల్ అల్ యామి, డాన్ లుండ్‌క్విస్ట్‌లతో సహా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వ్యవస్థాపకుడు నక్కా వెంకట్ రావు మదర్ ఇండియా ప్రోగ్రామ్ గురించి మాట్లాడుతూ భారతదేశంలోని మాతృ మూర్తులందరికీ మా నివాళి అన్నారు. సాధ్యమైన అన్ని విధాలుగా తల్లులను గౌరవించడం, గుర్తించడం మద్దతు ఇవ్వడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామనీ చెప్పారు.

ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, బిస్కెట్లు పంపిణీ చేసిన మండల జన సైనికులు

విశాలాంధ్ర - దేవరాపల్లి : జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు దేవరాపల్లి మండలంలో అన్ని గ్రామాల్లో విడతల వారీగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం-చెరువు పనులకు వెళ్లే ఉపాధి కూలీలకు మజ్జిగ మరియు బిస్కెట్లు పంపిణీ శుక్రవారం కార్యక్రమం చేయుటకు సంకల్పించామని దేవరాపల్లి జనసేన పార్టీ నాయకుడు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు తెలిపారు. సీతంపేట గ్రామం నుంచి తమరాన. సూరి బాబు గారి సహకారంతో సుమారు 400 మంది సీతంపేట గ్రామస్తులకు మజ్జిగ మరియు బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం, రైవాడ గ్రామం నుంచి మచ్చు. దుర్గా రావు గారి సహకారంతో సుమారు 220 మంది రైవాడ గ్రామస్తులకు మజ్జిగ మరియు బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం చేసామని మాడుగుల నియోజకవర్గ దేవరాపల్లి మండలం జనసేన పార్టీ నాయకులు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు తెలిపారు. ఇటు వంటి సామాజిక కార్యక్రమాలకు జన సైనికులు ఎల్లప్పుడూ తోడుగా ఉంటమన్నారు.ఇదే విధంగా మిగిలిన అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందుబాటులో ఉన్న జనసైనికులు తప్పక వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మున్సిపల్ స్టేడియంలో వేసవి కిక్ బాక్సింగ్ శిక్షణ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో వేసవి కిక్ బాక్సింగ్ శిక్షణ శిబిరం కోచ్ జితేంద్ర ఆధ్వ ర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 35 వ వార్డు వైసిపి కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు, మీడియా విజన్ అధినేత రవిశంకర్ సభ్యులు విచ్చేసి పిల్లలందరికీ సమ్మర్ క్యాంప్ డైట్ వారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది విల్లూరి భాస్కరరావు కార్పొరేటర్ మాట్లాడుతూ ఒక దేశ కీర్తిని ఖ్యాతిని వెలుగొంది చాటి చెప్పే స్పోర్ట్స్ ని అటువంటి స్పోర్ట్స్ మీ అందరికీ కూడా గోల్డెన్ ప్లాట్ఫారం అని ఈ రోజున ప్రతి ఒక్కరు కూడా ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చుట్టుపక్కల ఉన్న పిల్లలందరూ కూడా ఈ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొని వారందరూ కూడా రాబోయే భవిష్యత్తు తరాల్లో స్పోర్ట్స్ మెన్ల గా తయారవులని వారందరికీ తెలియజేశారు.

పైపులైన్ కోసం తవ్విన గొయ్యుల వలన డ్రైయినేజ్ లో నీరు నిల్వ

విశాలాంధ్ర - దేవరాపల్లి : మండలంలో రైవాడ గ్రామ పంచాయతీలో కొండనాలికి మందు వేసుకుంటే ఉన్న నాలిక పోయిందన్నట్లు ఇంటింటి కులాయి పేరు చెప్పి ఉన్న డ్రైనేజీలు రోడ్లు తవ్వేసి మరల పూర్తి చెయ్యలేదుని దేవరపల్లి సిపిఐ మండల కార్యదర్శి గరికిన రాజు అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎట్టకేలకు ప్రభుత్వాలు నిధులు మంజూరు చేస్తే ఆ నిధులను ప్రజలకు అనుగుణంగా చేయటంలో ప్రభుత్వ అధికారులు విఫలమవుతున్నారని, కాంట్రాక్టర్లపై పూర్తిగా వదిలి వేయటం వలన కొత్తగా వేసిన కుళాయిలు నీరు రావటం లేదని తెలిపారు. ప్రభుత్వాలు ప్రజలపై వివిధ రూపాలలో పన్నులు వేసి నిధులు రూపంలో పంపిస్తే వినియోగించడంలో ప్రభుత్వ అధికారులు విఫలమవుతున్నారు.అలాగే కాంట్రాక్టర్లు పని చేసి బిల్లు అయితే చాలు అన్న స్వల్ప బుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు.కొత్త కులాయి పైపులు వెయ్యటానికి సిసి రోడ్లు,డ్రైనేజీలు తవ్విసి మరల మామూలుగా పూడ్చేవేయడంతో వర్షాలు పడిన పడకపోయినా డ్రైనేజీ గుంతల్లో మురికి నిల్వా ఉండిపోతుంది అన్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి వచ్చేది వర్షాకాలం కాబట్టి వర్షాలు పడితే నీరు ఎక్కడికక్కడ స్పందించే పరిస్థితి ఉంటుందని ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే పనులు పూర్తి చేయాలని రాజు డిమాండ్ చేశారు.

వ్యర్థాల తొలగింపులో అలసత్వం ప్రదర్శించకండి

జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర - మధురవాడ : చెత్త పోగులు తొలగింపులో అలసత్వం ప్రదర్శించరాదని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన రెండవ జోన్ లోని 5, 7 వార్డులలో శ్యాంనగర్ కోలనీ, స్వతంత్ర నగర్, మల్లయ్య నగర్, ఆర్టిసి కోలనీ తదితర ప్రాంతాలలో ఆకస్మికంగా పర్యటించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులో అధికంగా చెత్తపోగులు కనిపిస్తున్నాయని, రోడ్లు స్వీపింగ్ సరిగా చేయడం లేదని వెంటనే చేత్తపోగులు ఎత్తించి రోడ్లను శుభ్రపరచాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. శ్యాంనగర్ కోలనీ బాలుర వసతి గృహం వద్ద అధికంగా వ్యర్థాలు పేరుకుపోయి ఉన్నాయని అసహనం వ్యక్తం చేస్తూ వెంటనే తొలగించాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మీకులు ఉదయం 6.00 గంటల నుండి విధులలో ఉండాలని, పిన్ పాయింట్ వారిగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేసి, ఎవ్వరికి నిర్దేశించిన పనులను వారిచే చేయించాలని ఆదేశించారు. ప్రధానంగా కాలువలు, గెడ్డలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని శుభ్రపరచాలన్నారు. నిర్ణీత సమయానికే క్లాప్ వాహనాలు పాయింట్ లలో ఉండాలని, వాహనాలు డైరీ తప్పనిసరిగా రాయాలన్నారు. వార్డులలో పందులు అధికంగా కనిపిస్తున్నాయని వాటిని నిర్మూలించాలని అధికారులు ఆదేశించారు. ఫ్రైడే డ్రైడే సందర్భంగా దోమలు వృద్ధిని అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, దోమలు వృద్ధి చెందకుండా నీటి నిల్వలు లేకుండా ప్రజలలో అవగాహన కలిపించాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు యాంటీ లార్వా మందును పిచికారీ చేయాలని మలేరియా అధికారులను ఆదేశించారు. అనంతరం సీతకొండ వద్ద వైఎస్ఆర్ వ్యూ పాయింట్ ను సందర్శించి అక్కడ జరుగుచున్న రోడ్డు వైడనింగ్ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళికా అధికారి బి సురేష్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ శ్యాంసన్ రాజు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బస్కీ పంచాయితీ సమస్యల పరిష్కారించాలని స్పందనకు పిర్యాదు

విశాలాంధ్ర - అరకులోయ : బస్కి పంచాయితీ సమస్య పరిష్కరించాలని గిరిన సంఘం అధ్వర్యంలో శుక్రవారం అల్లూరి సీతారామ రాజు జిల్లాలో జరిగిన స్పందన కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు కిండంగి రామారావు సమర్ది బాబురావు వార్డు మెంబర్స్ సమర్ది మొస్య ఆధ్వర్యంలో బస్కి పంచాయితీ సమస్య పై స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల నాయకుడు రామారావు మాట్లాడుతూ కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో నేటికీ బస్కి పంచాయితీ కొంత్రాయిగుడ, రగనిగూడ ,మొర్రిగూడ, బిజ్జగుడ, జాకర వలస ఇతర గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం కాలేదన్నారు అరకులోయ నుండి బస్కి వరకు రోడ్డు మరమతు తోపాటు మలుపుల వద్ద రోడ్డు వెడల్పు చేయాలని అలాగే బస్కి పంచాయతీ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈరోజు గిరిజన సంఘం ఆధ్వర్యంలో పంచాయితీ నాయకులు ప్రజలు తో స్పందన కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ అందించినట్లు ఆయన తెలిపారు. పిర్యాదు ను పిఓ సానుకూలంగా స్పందించి మండల పర్యటన చేసినప్పుడు బస్కి పంచాయతీ లో ఉన్న ఈ సమస్యలు పరిశీలన చేస్తామని హామీ ఇచ్చినట్లు రామారావు తెలిపారు. పిర్యాదు లో బస్కి పంచాయతీలో మంచినీరు, సిసి రోడ్లు, చెక్ డ్యాం, మరమ్మతులు చేయాలని, తెలియజేసినట్లు ఆయన అన్నారు. అలాగే బొండగుడ స్కూల్ బిల్డింగ్ సచివాలయం రైతు భరోసా కేంద్రం వెంటనేనిర్మాణం చేయాలని తెలియజేయడం జరిగిందన్నారు బస్కి హైస్కూల్లో ఉపాధ్యాయులకు క్వార్టర్స్ నిర్మాణం చేయాలని తదితర సమస్యలతో కూడిన పిర్యాదు పత్రముపాడేరు ఐటీడీఏ పిఓ అందజేశారు. మంచినీటి సౌకర్యం కోసం కొంతరాయిగుడ, రంగనిగుడ గ్రామంలో ఉన్న మంచినీరు సమస్య వారం రోజుల్లో పరిష్కారం చేస్తామని ఫోన్ ద్వారా జెఈ వెన్నెల హామీ ఇచ్చారు. బస్కి, బిజ్జగూడ జాతరవలస, మొర్రిగుడ గ్రామాల్లో కూడా మంచి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పంచాయతీలో ఉన్న కనీస మౌలిక సమస్యలని గుర్తించి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, వార్డు మెంబర్లు ఫిర్యాదు చేసిన వారిలో సమర్ధి బాబు రావు, సమర్ధి మొస్య వార్డు మెంబర్, సమర్ది కామరాజు మాజీ సర్పంచ్ సమర్ధి హరి, కిలో వెంకట్ ,సమర్ది మల్లేశ్వరరావు ,ఎస్. రమేష్ ,ఎస్ ఆనంద్ ,కొర్రా ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యున్నతే సీఎం జగన్ లక్ష్యం : ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - కొయ్యూరు : పేద ప్రజలు గిరిజనుల అభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఎంపీపీ బడుగు రమేష్ పార్టీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు ఆధ్వర్యంలో మండలంలోని రాజేంద్రపాలెం సచివాలయ పరిధి సోలాబు జోగంపేట సురేంద్రపాలెం కొత్తవీధి రాజేంద్రపాలెం గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ వ్యవస్థ పనితీరు లబ్ధిదారులకు సంక్షేమ పథకాలలు అందుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అణగారిన వర్గాల పక్షాన పని చేస్తున్న వైసీపీకి ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి సంక్షేమ పథకాలన్నీ నేరుగా ఇళ్ల ముంగిళ్ళలోనే అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. ఎటువంటి బేదభావం రాజకీయ వివక్షత అవినీతి అక్రమాలకు తావు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపచేస్తూ సుపరిపాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి నే వచ్చే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వారా నూకరాజు, వైస్ ఎంపీపీలు వెంకటరమణ, నూకాలమ్మ, ఏఎంసీ చైర్ పర్సన్ రాజులమ్మ పిఎసిఎస్ చైర్మన్ సూరిబాబు సర్పంచులు సోమన్నదొర రాజబాబు, త్రినాథ మూర్తి పడాల్, చందు ఎంపీటీసీలు మల్లేశ్వరి రాజులమ్మ అప్పారావు వైసీపీ నేతలు ధోని బాబ్జి ధూపం శ్రీను అచ్యుత్ గోకిరి చిన్నారావు తదితర పలువురు పాల్గొన్నారు.

యంత్రాలను వినియోగంలోకి తీసుకురావాలి

విశాలాంధ్ర - హుకుంపేట : లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్న లక్ష్యాలను చేరుకోవడంలో అధికారుల విఫ్లమ య్యారని తెలుస్తుంది. మండల కేంద్రంలో గల స్థానిక మండల పరిషత్ ఆవరణలో మూడు లక్షల రూపాయల విలువగల పొక్లెట్ ఆధునిక యంత్రం మూలకు చేరింది. గ్రామాల మురుగునీటి కాలువలు శుభ్రం చేయడం చెత్తాచెదారం వంటి తదితర కుళ్ళిన వ్యర్థపదార్థాలను తరించవలసిన పొక్లెట్ యంత్రం సుమారు రెండు సంవత్సరాల నుంచి వినియోగంలోకి తీసుకు రాకపోవడంతో శిధిలా వ్యస్థ కు చేరుకుంది. అయితే మండల పరిషత్ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు కానీ మూలకు చేరిన ఆధునిక యంత్రం కళ్ల కట్టినట్టు కనిపిస్తున్న గుర్తుకు రావలసింది అనే విషయం తేటతెల్లమవుతుంది. కొన్ని సమయాల్లో ఈకార్యాలయం లో సమావేశాలకు హాజరవుతున్న ప్రాజెక్ట్ అధికారి కానీ సబ్ కలెక్టర్ కు కానీ ఇటువంటి మూలకు చేరిన యంత్రాలు కనిపించకపోవడం శోచ నీయం. ఇప్పటికైనా ఈ పొక్లెట్ యంత్రాన్ని వినియోగం లోకి తీసుకు ని రాకపోతే పూర్తిగా శిధిలా వ్యస్థకు చేరుకుంటుందని పలువురు వాపో తున్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు నిధులు కేటాయింపులు అంతంత మాత్రమే ఉంటుంటే విలువైన యం త్రాలు నిరుపయోగంగా ఉన్న అధికా రులు కళ్ళు తెరవకపోవడం మండల ప్రజలకు నిరాశ కలిగిస్తుంది. ఇప్ప టికైనా కళ్ళు తెరిచి ఈ యంత్రాలను వినియోగంలోకి తెచ్చి ప్రజలకు అందుబటులో ఉంచాలని మండల వాసులు, ప్రజలు, నాయకులు కోరుతున్నారు.

శ్రామిక సంఘం నూతన కమిటీ

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : విశాఖ ఉక్కు కర్మాగారం లో సంఘిటిత, అసం ఘటిత కార్మికులు, ఉక్కు నిర్వాసితు ఉపాధి కల్పించాలని, విశాఖ ఉక్కు కర్మాగారంను ప్రభుత్వం రంగంలో కొనసా గించాలని కోరుతూ శ్రామిక సంఘం తనవంతు పాత్ర అంకిత భావంతో పనిచేస్తుంది అని శ్రామిక సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడి రాజు ఈరోజు జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఉక్కు కర్మాగారం యూనియన్ బలోపేతానికి ఐదు జోన్స్ గా నూతన కమిటీ ఏర్పాటు చేసి కార్మికులకు పెండింగ్ సమస్యలు పరిష్కారం కోసం రాజీలేని పోరాటం శ్రామిక సంఘం చేస్తూ ఉక్కు యాజమాన్యం పై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు. కరణం సత్యారావు. అధ్యక్షులు, యమ్ కోటేశ్వర రెడ్డి . వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి అప్పారావు. జాయింట్ జనరల్ సెక్రటరీ. కరణం బాలయోగి , మొత్తం ఆఫీస్ బేరర్ స్ 27 మందిని సమావేశంలో తీర్మానం ఆమోదం తెలిపారు. డిపార్ట్ మెంట్ కమిటీ లు వేయాలి అని శ్రామిక సంఘం 33 వసంతా లు సందర్భంగా యూనియన్ బలోపేతానికి కృషి చేసిన వారికి ప్రోత్సాహం కమిటీ లో ప్రాధాన్యత ఉంటుంది అని బొడ్డు పైడి రాజు తెలిపారు, ఈరోజు జరిగిన సమావేశంలో మొల్ల ప్రకాష్ యాదవ్ సమ్మిడి రాజు బొడ్డు రమణ కరణం సురేష్ నక్కా మహాలక్ష్మి నాయుడు యస్ అసిరియ్య కొయ్య వెంకట రమణ కె.వేణుగోపాల్ రెడ్డి పంచదార్ల పెంటారావు జె జాన్, పోరమరసెట్టి.పావని, విజయ , లక్ష్మి, రమణమ్మ భారతి.అధిక లో యూనియన్ సభ్యులు హాజరయ్యారు.అనంతరం కరణం బాలయోగిని పూలమాలలు వేసి, సాలువాతో ఘనంగా సత్కరించారు.

ప్లాస్టిక్ నిషేదిద్దాం- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

విశాలాంధ్ర - కొయ్యూరు : 'ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దా'మని కృష్ణ దేవి పేట అటవీ రేంజ్ అధికారి రాజేష్ పిలుపునిచ్చారు. మండలంలోని నల్లగొండ పంచాయతీ వైన్ పాకలు గ్రామంలో స్థానిక అటవీ సిబ్బంది ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామస్తులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రేంజ్ అధికారి రాజేష్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అడవులు అంతరించిపోతుండడం జీవకోటి మనుగడకే ప్రమాదం అన్నారు. అనవసరంగా చెట్లను అడవులను నాశనం చేయొద్దని గ్రామస్తులకు సూచించారు. ప్రతి ఒక్కరూ అవకాశం ఉన్నంతవరకు మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని వాతావరణ కాలుష్యంతో ప్రజానీకం అనారోగ్యాల పాలయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ ను సమూలంగా నిర్మూలించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యతగా స్వీకరిస్తామని, ఆవశ్యకతను కుటుంబీకులకు బంధుమిత్రులకు తెలియజేస్తామన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కొబ్బరి పీచు పరిశ్రమ దగ్ధం

విశాలాంధ్ర - రాంబిల్లి : మండల ప్రధాన కేంద్రమైన రాంబిల్లిలో గల కొబ్బరి పీచు పరిశ్రమలో శుక్రవారం నాడు మధ్యాహ్నం సుమారు గం.3ల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో భారీ అగ్నిప్రమాదం చోటుచేసు కున్నట్టు యలమంచిలి డివిజన్ అగ్నిమాపక అధికారి డి.రాంబాబు తెలిపారు.స్థానికులు ఇచ్చిన సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని అంచనా వేసి సమీప ప్రాంతంలో గల అగ్నిమాపక శాఖ వాహనాలను రప్పించి మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.అనంతరం అగ్నిమాపక సిబ్బంది మాట్లాడుతూ శనివారం ఉదయానికి గాని మంటలను అదుపులోకి తీసుకురాలేమని మంటలు అదుపులోకి వచ్చాక ఎంతమేరకు నష్టం వాటిల్లిందని తెలియజేస్తామన్నారు.

అనుమతి లేకుండా పోస్టర్ల అంటిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జీవీఎంసీ కమీషనర్ ఆదేశాల మేరకు జోన్ 3 ఏసీపీ కె వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో శు క్రవారం ఎంవిపి కాలనీ రైతు బజార్ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసు ల సహకారంతో ఫుట్ పాత్ ఆక్రమణలు స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు ఆ విభాగం అధికారులు తెలియజేశారు.

రిక్షా కార్మికుల ను ప్రభుత్వం ఆదుకోవాలి

సూదికొండ మాణిక్యాలరావు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : రిక్షా కార్మికులను ప్రభుత్వం అదుకోవాలని అనకాపల్లి రిక్షా కార్మికుల ఐక్యవేదిక కన్వీనర్ సూదికొండ మాణిక్యాలరావు ప్రభుత్వంకు విజ్ఞప్తి చేశారు . శు క్రవారం స్థానిక ఆర్టిసి బస్స్టాండ్ వద్ద జరిగిన రిక్షా కార్మికుల సమావేశం లో మాణిక్యాలరావు మాట్లాడుతూ. రిక్షా కార్మికులు ఐక్యమత్యం గా తమ సమస్యలు మీద పోరాడాలని అన్నారు. ప్రస్తుతం మండుతున్న ఎండలు లో తమ ఉపాధి పూర్తిగా కోల్పోయి రిక్షా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు .ప్రజలు కూడా ఆటోల కంటే రిక్షా కార్మికులు కు ప్రాధన్యత ఇవ్వాలని రిక్షా కార్మికులకు ఉపాధి కల్పించలని కోరారు. ఈ సందర్భంగా అనకాపల్లి రిక్షా కార్మిక సంఘాల ఐక్యవేదిక కమిటీ ని ప్రకటించారు. అధ్యక్షులు గా గురుంబిల్లి వెంకటరావు, కార్యదర్శిగా నందిపల్లి అప్పారావు, ఉపాధ్యక్షులు డేవిడ్, సహాయ కార్యదర్శి బుర్లు జగ్గారావు, కోశాధికారిగా నూకరాజు లను ఎన్నుకున్నారు అనంతరం నూతన కార్యవర్గం తో కలసి మాణిక్యాలరావు అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కాంద్రేగుల సత్యవతి ని కలసి రిక్షా కార్మికులు సమస్యలు ను తెలియ జేశారు. రిక్షా కార్మికులు ను అదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ సభ్యురాలు సత్యవతి రిక్షా కార్మికులను తప్పకుండ అదుకుంటాను అని వారికి స్వంత రిక్షాలు పంపిణీ చేసే విదంగా చర్యలు తీసుకుంటా అని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమం లో పలువురు రిక్షా కార్మికులు పాల్గొన్నారు

విస్తరణ దిశగా ఎల్ అండ్ టీ ఫైనాన్స్ వ్యాపారం

విశాలాంధ్ర/విశాఖపట్నం : ఎల్అండ్టీ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎల్టీఎఫ్), దేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటి, జూన్ 30, 2023తో ముగిసిన ఈ త్రైమాసికంలో ఎస్ఎంఈ ఫైనాన్స్ వ్యాపారాన్ని 50 నగరాలకు విస్తరించాలని చూస్తుంది. 2022లో ముంబై, పూణే నగరాల్లో పైలట్గా ప్రారంభించబడిన ఎస్ఎంఈ ఫైనాన్స్ వ్యాపారం, గత ఆర్థిక సంవత్సరంలో వ్యాపారం స్థిరమైన వ్యాపార వృద్ధికి సాక్ష్యంగా నిలిచింది. ఈ వ్యాపారం స్వయం ఉపాధి పొందిన నిపుణులు, వ్యాపారాల వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి పని చేస్తుంది. ఎస్ఎంఈ ఫైనాన్స్ను ఒక టాప్-క్లాస్ డిజిటల్ ఎనేబుల్డ్ రిటైల్ ఫైనాన్స్ కంపెనీగా రూపొందించే 'లక్ష్య 2026'ను ముందుకు తీసుకువెళుతుంది. ఇది ప్రస్తుత బలమైన డిజిటల్, డేటా అనలిటిక్స్ సామర్థ్యాలపై రూపొందింది.

ఏయూకు మరొక ఐపి గుర్తింపు

వాటర్ ఫిల్టర్ కాట్రిడ్జ్ డిజైను గుర్తింపు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్రవిశ్వ విద్యాలయంనుంచి వచ్చిన ఒక ఆవిష్కరణకు మేధో హక్కుల గుర్తింపు లభించింది. వాటర్ ఫిల్టర్ కాట్రిడ్జ్ డిజైన్కు గాను ఐపి గుర్తింపు లభించింది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఏయూకు అందాయి. ఈ సందర్భంగా దీనికి రూపకల్పన చేసిన వారిని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి తన కార్యాల యంలో అభినందించారు. వర్సిటీ తరపున వాటర్ ఫిల్టర్ కాట్రిడ్జ్ డిజైన్ను గుర్తింపు అందించారు. ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, కె. వెంకట కిరణ్, కె.రాజ్ కుమార్లు డిజైన్ రూపకల్పన చేయడం జరిగింది. వీరి డిజైన్ను రిజిస్ట్రేషన్ చేస్తూ అధికారిక ఉత్తర్వులను భారత ప్రభుత్వ ది పేటెంట్ ఆఫీస్ జారీ చేసింది. కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య వి కృష్ణ మోహన్, డాక్టర్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర - అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రం గిరిజన సంఘం కార్యలయ ఆవరణలో కమ్యూనిస్టు యోధుడు రధసారధి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38 వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు, టోకురు సర్పంచ్ కిల్లో.మొస్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమెల. నాగులు,గిరిజన సంఘం కార్యదర్శి జన్ని సుబ్బారావు, జి.కలవతి, సింహాచలం, చిన్నరావు, కార్యకర్తలు పాల్గొన్నారు

త్రాగు నీటి కష్టాలు తీర్చండి సార్

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : మండలంలోని కల్తునూరు కొండరెడ్ల గ్రామంలో మూడు రోజులనుండీ త్రీ పేజ్ కరెంటు లేక త్రాగు నీటి కష్టాలు ఎదుర్కొంటున్న గ్రామ కొండ రెడ్లు మూడు రోజులు నుండి సంభందిత విద్యుత్ శాఖ సిబ్బందికి జే ఎల్ యం కు ఫోన్ చేస్తున్నామని వారు ఫోన్ లిఫ్ట్ చెయ్యడం లేదనీ గ్రామస్థులు పిక్కి సురేష్ గ్రామ పెద్దలు అందెల కన్నపు రెడ్డి గ్రామస్థులు మొర పెట్టుకుంటున్నారు. అసలే గోదావరీ నుండి నీలు తెచ్చుకోవాలంటే మహిళలు తీవ్ర మూడు రోజుల నుండి నానా అవస్తలు పడుతున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వెంటనే కల్తూనూరు గ్రామానికీ త్రీ పేజ్ కరెంటు లైన్ మరమ్మతులు చేసి త్రాగు నీటి ఇబ్బందులు తీర్చాలని కొండ రెడ్లు అధికారులను వేడుకుంటున్నారు.

ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు విధులు బహిష్కరణ

విశాలాంధ్ర - అరకులోయ : అరకులోయ ఏరియా ఆసుపత్రి పారిశుద్ధ కార్మికుల న్యాయమేనా డిమాండ్లు పరిష్కరించాలని శుక్రవారం సమ్మెను చేపట్టి ఆసుపత్రి వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత కొంతకాలంగా పారిశుద్ధ కార్మికులు డిమాండ్లు పరిష్కరించాలని కాంట్రాక్టర్ కి వైద్యాధికారులకి విన్నవించిన పట్టించుకోలేదని అందుకే సమ్మెకు దిగాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. కనీస వేతనం 26,000 వేతనం ఇవ్వాలని , పిఎఫ్ ఈఎస్ఐ వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. యూనిఫామ్ ఇచ్చి ప్రతినెల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ పద్ధతి రద్దుచేసి వైద్య విధాన పరిషత్ ద్వారా జీతాలు చెల్లించాలని చెప్పారు. తక్షణమే అధికారులు స్పందించి కాంట్రాక్టర్ తో యూనియన్ నాయకులతో కలిసి చర్చించి డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు. లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికుల సంఘం నాయకులు రఘు, ద్రౌపతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలపై చంద్రబాబు వ్యాఖ్యలు సిగ్గుచేటు

విశాలాంధ్ర - కొయ్యూరు : పేద ప్రజల సొంతింటి కలలు నిజం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోర్టులో సైతం పోరాడుతుంటే మాజీ సీఎం చంద్రబాబు అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మండిపడ్డారు. సింగవరం జడ్పీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలకు ఇస్తున్న సెంటు భూమి స్మశానంలో శవాలు పూడ్చుకోవడానికి కూడా చాలదంటూ మాజీ సీఎం చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు చేయటం దుర్మార్గమన్నారు. పేదలకు ప్రభుత్వమే నేరుగా ఇళ్ల స్థలాలు ఇచ్చినటువంటి పరిస్థితులు గత ప్రభుత్వాల్లో ఎప్పుడైనా చూసామా అంటూ ప్రశ్నించారు. పేద ప్రజల సొంతింటి కల సాకారానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టణాల్లో సెంటు స్థలం గ్రామీణ ప్రాంతాల్లో సెంటున్నర ఇళ్ల స్థలాలను ఇస్తుంటే ప్రశంసించాల్సింది పోయి ఓర్వలేక మతిభ్రమించి చంద్రబాబు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మందికి జగనన్న కాలనీల పేరట ఇల్లు నిర్మిస్తున్నారని అందులో భూమిలేని వారికి భూమిని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఉచితంగా అందిస్తోందని తెలిపారు. అల్లూరి జిల్లాలో 17 149 మంది లబ్ధిదారులను మొదటి దశలో ఎంపిక చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు రాజధానిగా చెప్పుకుంటున్న ప్రాంతంలో కూడా 15 లక్షల విలువైన స్థలాన్ని పేద ప్రజల ఇంటి నిర్మాణానికి ఇచ్చే ప్రయత్నం వైసీపీ ప్రభుత్వం చేస్తుంటే వార్వలేక బురదజల్లే ప్రయత్నంతో చంద్రబాబు దాన్ని అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఇళ్ల స్థలాలపై చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ చంద్రబాబు చిత్రపటాలను స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే దగ్ధం చేశారు. చెట్టు మీద కొంగ చంద్రబాబు దొంగ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ జడ్పిటిసి నూకరాజు వైస్ ఎంపీపీలు వెంకటరమణ నూకాలమ్మ పిఎసిఎస్ చైర్మన్ సూరిబాబు ఏఎంసీ చైర్ పర్సన్ రాజులమ్మ సర్పంచ్ లు సోమన్నదొర రాజబాబు పార్టీ మండల అధ్యక్షుడు బాబులు తదితర పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - ముంచింగ్ పుట్ : మండలంలో గల సుజనకొట పంచాయతి కుమారి పుట్ గ్రామములో 10 లక్షలతో డ్రైనేజ్ కాలువకు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ జలిపల్లి సుభద్ర శుక్రవారము శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అమె మాట్లాడుతు గిరిజన పల్లెల గ్రామ ప్రజల ఆర్థిక పురాభివృద్ధే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తునందని రాష్ట్రంలో ఉన్న ప్రతి పల్లెలోనూ మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి గారు పాలన అందిస్తున్నారని ఆమె తెలిపారు. సీతారామరాజు జిల్లాలో ఉన్న ప్రతి గ్రామాలలో రహదారి లేని ప్రతి గ్రామానికీ రోడ్డు సౌకర్యాన్ని కల్పించేందుకు తొలిత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆ గ్రామాల్లో అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం వంటి పనులు చేప ట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజన కోట ఎంపిటిసి సుబ్బలక్ష్మి, సర్పంచ్ రమేష్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జగబంధు వైసీపీ నాయకులు రామ్ ప్రసాద్ దామోదరం తిరుపతి గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

వాతావరణ మార్పులతో ప్రబలుతున్న వ్యాధుల నివారణకు చర్యలు

విశాలాంధ్ర - చింతపల్లి : వాతావరణ మార్పులు, ఎండ తీవ్రతతో ప్రబలుతున్న వైరల్ జ్వరాలు, వ్యాధుల నివారణకు అన్ని విధాల చర్యలు తీసుకోవడం జరిగిందని ఆర్వి నగర్ వైద్యాధికారి మహేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నెయ్యల వీధి, కుమ్మరి వీధి, మైలుకూలీ వీధి లకు చెందిన ప్రజలకు వైరల్ జ్వరాలు ప్రబలుతున్నట్లు సమాచారం తెలుసుకుని వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైరల్ జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో పరిసరాల పరిశుభ్రతతో పాటు గ్రామాలలో మురుగు కాలువలలో పేరుకుపోయిన చెత్తను తొలగించుకోవలసిన బాధ్యత గ్రామస్తులపై ఉందన్నారు. గ్రామంలో పిచ్చి మొక్కలు పెరగటం, మురుగు కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండటం వలన దోమలు వృద్ధి చెంది, దోమకాటుకు గురై వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ దోమ కాటు వలన మలేరియా, ఫైలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని వాటి నివారణకు రోగులు వైద్య సిబ్బందికి సహకరించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరం కి విశేష స్పందన వచ్చిందని, 54 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 19 మందికి వైరల్ జ్వరాలు ఇతర వ్యాధులు ఉన్నట్లు గుర్తించి స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిజే ప్రసాద్, సచివాలయం హెల్త్ సెక్రటరీ ఏఎన్ఎం లోసారి లక్ష్మమ్మ, పెంట కుమారి, ఎంఎల్ హెచ్ పి లు శ్రీవాణి, దీప్తి, హెల్త్ అసిస్టెంట్స్ సత్య రావు, కే లక్ష్మణరావు, ఆశా కార్యకర్తలు పద్మ కుమారి, పూర్ణమ్మ, సత్యవతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చివుకుచింతలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : మండలంలోని దారేల గ్రామ పంచాయితీ కేంద్రం చివుకుచింత గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అరకు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ చెట్టి పాల్గుణ ఉమ్మడి జిల్లా చైర్ పర్సన్ సుభద్ర గార్లు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఆదివాసి గిరిజనులు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో గత ప్రభుత్వాలు కన్నా మన వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనలోనే ఆర్థికంగా సామాజికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు దారెల సచివాలయం కోడ్:10390727 పరిదిలో గల దారెల,చివుకుచింతా గ్రామాలలో 160 గడపలకు వెళ్లి సంక్షేమ పథకాలపై మరియు సమస్యలపై ఆరా తీశారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కార మార్గం చూపిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల స్థానిక ఎంపీపీ అరిసెల సీతమ్మ మండల సర్పంచ్ పోరం అధ్యక్షుడు వెంగడ రమేష్ దారెల సర్పంచ్ పాండురంగస్వామి వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్ వైసిపి నాయకుల జగబంధు పెద గూడ సర్పంచ్ బాబూరావు సోషల్ మీడియా నియోజకవర్గం కో కన్వీనర్ కూడ దాసు మండల కన్వీనర్ పాంగి పులిరాజు జీ.సన్యాసి రావు, తిరుపతి రావు, సుందర్ రావు, జయరామ్ మండల అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ. కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం

విశాలాంధ్ర - చీడికాద : వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సహకారంతో 20 కోట్ల 50 లక్షల రూపాయలు పంచాయతీ రాజ్ ఆర్అండ్బి నిధులతో రోడ్ల నిర్మాణాలు చేవట్టామని వైసిపి పార్టీ మండల కన్వీనర్ గొల్లవిల్లి రాజబాబు ఎంపీపీ కూరచా జయమ్మ అన్నారు. చీడికాడ నుండి శిరిజాం వెళ్లే రోడ్డును వారు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పలరాజుపురం నుండి కేజెపురం రోడ్కు 55లక్షలు తునివలస నుండి ఇంటిపాలెం కోటితొమ్మిది లక్షలు ఎల్బీపట్నం నుండి మాడుగులకు 55 లక్షలు గుడివాడ నుండి చెరుకుబిల్లికు 90 లక్షలు చుక్కపిల్లి ఎస్సీకాలనీ నుండి బోయాలకింతడ వరకు కోటి 80 లక్షలు తురువోలు ఎస్సీ కాలనీ నుండి తంగుడవల్లికి కోటి 68 లక్షలు తురువోలు జూరెడ్డి చెరువు నుండి కొండవీదికి కోటి 65 లక్షలు గుడివాడ నుండి జాజులపాలెం కోటి 10 లక్షలు మంజూరు చేసినట్లు వారుతెలిపారు అలాగే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయాలు ఆర్ అండ్ బి కే భవనాలు హెల్త్ సెంటర్ భవనాలు నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలు హాస్పిటల్ లుకోట్లాది రూపాయలతో ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు కోట్లాది రూపాయలు మంజూరు చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఉపాముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుకు వైసిపి నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో వైసిపి జిల్లారైతు విభాగం అధ్యక్షులు యర్ర అప్పారావు విశాఖడైరీ డైరెక్టర్ శిరంరెడ్డి సూర్యనారాయణ వి చైతన్య కూరచా నారాయణమూర్తి పరవాడ అప్పారావు పలరువాడ మహేష్ మతలా అప్పలనాయుడు పరవాడ రామారావు ప్రసాద్ వి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ కొని తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - హుకుంపేట : ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో తీవ్ర గాయాలు పాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండల పరిధిలోగల కొట్నపల్లి వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంతెన వద్ద పాతకోట పంచాయతీ బొడ్డపొట్టు గ్రామనికి చెందిన పాంగి బుద్రం, పాంగి బలరాములు హుకుంపేట నుండి తమ పనులు ముగించుకుని తన సొంత గ్రామానికి వెళ్తుండగా సంతారి పంచాయితీ పత్రి మిట్ట గ్రామానికి చెందిన పాంగి బాలరాజు పాంగి సుబ్బారావు తమ గ్రామం నుండి హుకుంపేటకు వస్తున్న తరుణంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలయ్యారు. ఈ ప్రమాదంలో పాంగి బలరాం కాలు కు బలమైన గాయాలు తగలగా పాంగి సుబ్బారావు తలకు తీవ్రమైన గాయాలయ్యాయి.ముక్కు,చెవుల వెంట బలమైన గాయాలు తగిలి రక్తం కారుతుండగా మిగతా ఇద్దరు పాంగి బుద్ర పాంగి బలరాంలు స్వల్పకాయలతో బయటపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన వెంబడి అదే రహదారిపై వెళ్తున్న వైఎస్ఆర్ సిపి యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు 108కి సమాచారం అందించారు. .అయితే 108 తగిన సమయానికి రాకపోవ డంతో తమ సొంత ఖర్చులతో ప్రైవేట్ వాహనంలో క్షతగాత్రులను పాడేరు జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

అంతరరాష్ట్ర దొంగ అరెస్ట్

విశాలాంధ్ర - ఎటపాక : అంతరరాష్ట్ర దొంగ అరెస్ట్ అరెస్ట్ చేసినట్లు జిల్లాఏ ఎస్పీ, ఓఎస్డి మహేందర్ రెడ్డి, ఏ ఎస్పీ రాహుల్ మీనా అయినట్లు శుక్రవారం ఎటపాక పోలీస్ స్టేషన్ విలేకర్ల సమావేశం లో వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దొంగతనలా నియంత్రణ లో భాగంగా ముద్దాయిలను పట్టుకునెం దుకు శుక్రవారం ఎటపాక, సి ఐ గజేంద్ర కుమార్, ఎస్సై పార్థ సారధి మూడు టీమ్ లు గా ఏర్పడి నిఘా పెట్టుకొని వెతుకుతుండగా సమాచారం మేరకు, ఎటపాక ఎస్సై, క్రైమ్ పార్టీ సిబ్బంది నెల్లిపాక గ్రామ శివారు కూనవరం రోడ్ పెట్రోల్ బంక్ సమీపం మలుపు వద్ద దొంగతనాలకు పాల్పపాడిన తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, ఊసరవెల్లి గ్రామానికి చెందిన నాగేంద్ర బాబు,ను పట్టుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా, జీలిగిమిల్లి గ్రామం, ములగలం పల్లి గ్రామానికి చెందిన వల్లూరి నాగరాజు ను పట్టుకొని అరెస్ట్ చేశామని, వారి వద్ద బంగారపు చైన్లు, వస్తువులు, మూడు బైక్ లు, ఒక ఐ ఫోన్ వారి వద్ద నుండి స్వాధీనం చేసుకొన్నామని, వీరు ఎటపాక మండలం లోని గన్నవరం, సీతపురం, వి ఆర్ పురం, కూనవరం, చింతూరు మండలం లో పలు దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పట్టు బడిన వద్దువులను కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

జియో-బిపి పేరుతో కొత్త డీజిల్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఇండియాలో మొట్టమొదటిసారిగా ప్రాథమిక ధరలోనే అధిక పనితీరునిచ్చే ఇంధనం- జియోబిపి, భారతీయ కస్టమర్ల కొరకు డీజిల్ ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకువెళుతూ యాక్టివ్ టెక్నాలజీతో తన డీజిల్ ప్రారంభాన్ని నేడు ప్రకటించింది. కంపెనీ యొక్క నెట్వర్క్ వ్యాప్తంగా లభించే ఈ కొత్తగా మొదలు చేయబడిన అడ్డిటివైజ్డ్ డీజిల్, ట్రక్కు యజమానులకు 4.3 శాతం మెరుగైన ఇంధన సామర్థ్యాన్ని కలిగిస్తూ సంవత్సరానికి ఒక్కో వాహనానికి రు. 1.1 లక్షల వరకూ ఆదా చేస్తుందనీ ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఈ కొత్త అధిక పనితీరు డీజిల్ అందజేత జియోబిపి ఔట్లెట్లు అన్నింటి వద్దనూ లభిస్తుందనీ, భారతీయ మార్కెట్లో మొట్టమొదటి సారిగా ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా మామూలు ధరలతోనే అందజేయబడుతుందన్నారు. జియో-బిపి ఔట్లెట్ల వద్ద యాక్టివ్ టెక్నాలజీతో గల డీజిల్, పేరుకుపోయిన మురికిచే అనుకోని నిర్వహణ వ్యయాల ముప్పును తగ్గించుటలో సహాయపడుతుందనీ చెప్పారు.